అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య

హాజరైన కౌన్సిలర్లు

- రూ. 80.75 లక్షలు వెచ్చించేందుకు అంగీకారం

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 30: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం పలికింది. శనివారం మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులనుంచి రూ. 80.75 లక్షలు వెచ్చించి చేపట్టే పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ అంగీకరించింది. పట్టణంలోని ఐబీ చౌరస్తాలో రూ. 35 లక్షలు వెచ్చించి 12 అడుగుల ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు కౌన్సిల్ ఆమోదం పలికింది. ఒకటోవార్డు గాంధీనగర్ రైల్వే పట్టాల నుంచి పాత రాజీవ్‌నగర్ వరకు రోడ్డు పొడవునా విద్యుత్ దీపాల ఏర్పాటు, విద్యుత్ స్తంభాల వెంట విద్యుత్ లైను ఏర్పాటు చేసేందుకు రూ. 13.50 లక్షలు విద్యుత్ శాఖకు చెల్లించేందుకు, పట్టణ ప్రగతినిధులు రూ. 25.50 లక్షలతో పలు వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల ఆమోదం లభించింది. మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో వాణిజ్య సముదాయాల్లో ట్రేడ్ లైసెన్స్‌లు ఆన్‌లైన్ చేసేందుకు అవసరమైన రెండు ల్యాప్‌ట్యాప్‌లు కొనేందుకు రూ. 1.60 లక్షలు చెల్లించేందుకు కౌన్సిల్ అంగీకరించింది. మున్సిపాలిటీలో పనిచేస్తున్న 16 మంది ఎన్ఎంఆర్‌లకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెంచి డీఏను జనవరి 2022 నుంచి మే 2023 వరకు చెల్లించేందుకు అవసరమైన రూ. 2.08 లక్షలను ఇచ్చేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ వార్షిక సంవత్సరానికి గానూ సిస్టం మేనేజర్లు, అసిస్టెంట్లకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి వేతనాలు ఇచ్చేందుకు రూ. 7.28 లక్షలు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం పలికింది. మున్సిపాలిటీలోని రెవెన్యూ సెక్షన్‌లో ఉన్న కంప్యూటర్, ప్రింటర్ చెడిపోయినందున కొత్త కంప్యూటర్, ప్రింటర్, డాక్యుమెంట్లు స్కాన్ చేసేందుకు అవసరమైన స్కానర్, కంప్యూటర్ బ్యాకప్ కోసం ఒక ఇన్‌వర్టర్‌ను అత్యవసరంగా కొనేందుకు అవసరమైన రూ. 1.80 లక్షలను ఇచ్చేందుకు కౌన్సిల్ ఆమోదం పలికింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జీ ముఖేశ్‌గౌడ్, కమిషనర్ ఏ మారుతీప్రసాద్, మున్సిపల్ ఇంజినీర్ మధూకర్, ఏఈ రాజేందర్, మేనేజర్ విజయ్‌కుమార్, ఆర్వో శ్రీనివాసరెడ్డి, యూడీఆర్ఐ మజార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్‌రాథోడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పెరిక కుల వివాహ పరిచయ వేదిక

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30 : ప్రపంచ పెరిక కుల 24వ ఉచిత వధూవరుల వివాహ పరిచయ వేదిక అక్టోబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని కొత్తపేట పండ్ల మార్కెట్ ఎదురుగా గల శ్రీ సాయి గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు బేర సత్యనారాయణ తెలిపారు. మరిన్ని వివరాలకు కన్వీనర్ సుంకరి ఆనంద్(99630 13666)లో సంప్రదించవచ్చన్నారు.

స్థాయీ సంఘాల సమావేశం వాయిదా

మాట్లాడుతున్న అధికారులు

హాజీపూర్, సెప్టెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన స్థాయీ సంఘాల సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు జడ్పీ సీఈవో నరేందర్ ప్రకటించారు. పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, మార్కెటింగ్ కమిటీ, హార్టికల్చర్, ఫారెస్ట్ శాఖలపై నామ మాత్రంగా చర్చించి మమ అనిపించారు. మిగతా స్థాయీ సంఘాల కమిటీలోని సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్లు బాలకృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న విజ్ఞాన ప్రయోగశాల నిర్వాహకుడు సాయికుమార్

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 30: విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని విజ్ఞాన ప్రయోగశాల నిర్వాహకులు ఆర్తి సాయికుమార్, సంపత్ సూచించారు. శనివారం మంచిర్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ అధికారి మధుబాబు పర్యవేక్షణలో జిల్లా స్థాయి జిజ్ఞాస సంచార విజ్ఞాన ప్రయోగశాల ద్వారా నస్పూర్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించారు. రసాయన శాస్త్ర ప్రయోగాలు, మానవ శరీర అంతర్గత అవయవాల పనితీరుపై ప్రయోగశాల పరికరాల పని విధానంపై వారు వివరించారు. రోజు రోజుకూ సైన్స్‌కు ప్రాధాన్యత పెరిగిపోతున్నదన్నారు. భవిష్యత్‌లో సైన్స్‌కు మంచి ఆదరణ ఉంటుందన్నారు. విద్యార్థులంతా సైన్స్‌పై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 30: ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం లక్షెట్టిపేట తహసీల్దార్ రాఘవేంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు వేర్వేరుగా చేస్తున్న రిలే దీక్ష మూడవ రోజుకు చేరింది. కార్మికులు చేస్తున్న దీక్షకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుంపల రంజిత్, ఆశ కార్యకర్తలు శోభ, పుష్పరాణి, మమత, లలిత, హైమావతి, అపర్ణ, లక్ష్మి, శారద, హెలన్, మధ్యాహ్న భోజన కార్మికులు శంకరమ్మ, లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై సమావేశం

మాట్లాడుతున్న మంచిర్యాల ఆర్డీవో రాములు

గర్మిళ, సెప్టెంబరు 30: మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వీ రాములు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మంచిర్యాల నియోజకవర్గానికి సంబంధించిన సెక్టోరల్ అధికారులు, తహసీల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో, ఆర్వో వీ రాములు మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన రూట్ మ్యాపింగ్ 1, రూట్ మ్యాపింగ్ 2, రూట్ మ్యాపింగ్ 3, ఏఎమ్ఎఫ్ రిపోర్టు సెక్టారుకు సంబంధించిన పోలింగ్ స్టేషన్స్ అన్ని ఫిజికల్‌గా వెరిఫై చేసి అక్టోబర్ 3వ తేదీ లోపు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నిమోజకవర్గంలోని తహసీల్దార్లు. సెక్టోరల్ అధికారులు, డీఏవో జ్యోత్స్న, ఎలక్షన్ డ్యూటీ అధికారి సంపత్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

13లోగా ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోండి

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30 : జిల్లాలోని పాఠశాలల్లో డే స్కాలర్‌గా 2023-24లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ స్కీం(ఎన్ఎంఎంఎస్)కు సంబంధించిన పరీక్షకు ఈ నెల 13వ తేదీలోగా ఆన్‌లైన్(https://bse.telangana.gov.in)లో దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ యాదయ్య శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ అప్లికేషన్ల హార్డ్ కాపీలను ఈ నెల 16వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు అందజేయాలని కోరారు. పరీక్ష ఫీజు జనరల్, బీసీ విద్యార్థులకు వంద రూపాయలు కాగా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులకు రూ. 50 ఉంటుందన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు పరీక్ష రాసేలా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు చూడాలని కోరారు.

అథ్లెటిక్స్ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లను అందించిన అసోసియేషన్ నాయకులు

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 30: మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లను అందజేశారు. ఈ కిట్లను తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి ఐటీ సొల్యూషన్స్ డైరెక్టర్ సంపత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారయ్య, సభ్యులు అనిల్, లక్ష్మా, ఝాన్సీ, రామచంద్రం, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

IDBI BANK

IDBI బ్యాంక్ లిమిటెడ్

3వ అంతస్తు, డి.నెం. 5-9-89/1మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్ - 500001, తెలంగాణ. www.idbibank.in, ఇమెయిల్: sachin.harale@idbi.co.in

CIN: L65190MH2004GOI148838

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

అనుబంధం-IV-A (రూల్ 8(6) మరియు రూల్ 9(1) కి నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్)లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1)కి నిబంధనతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (చట్టం) క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత (లు) మరియు హామీదారు(లు) నుండి IDBI బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తాలు రాబట్టుకొనుటకు IDBI బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన, IDBI బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడినన దిగువ వివరించిన స్థిరాస్థి ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన నవంబర్ 3, 2023న (దిగువ ఇచ్చిన వివరమైన షెడ్యూల్ ప్రకారం) విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు బయానా (EMD)లు దిగువ ఇవ్వబడినవి.

ముఖ్యమైన తేదీలు:

బిడ్ డాక్యుమెంట్ అమ్మకం తేది:	3 అక్టోబర్ 2023 నుండి
తనిఖీ తేది:	3 అక్టోబర్ 2023 నుండి 1 నవంబర్ 2023 వరకు ముందస్తు అభ్యర్థనతో ప్రతీ పని రోజున ఉ. 10.30 గం. నుండి సా. 5.00 గం. వరకు
బిడ్ దాఖలుకు ఆఖరి తేది:	1 నవంబర్ 2023
బిడ్లు తెరచుట:	2 నవంబర్ 2023
ఇ-వేలం తేది మరియు సమయం:	3 నవంబర్ 2023 ఉ. 11.00 గం. నుండి

క్ర. సం.	ఆస్తి వివరణ	రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు మరియు బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ. లక్షలలో)	EMD (రూ. లక్షలలో)
1.	రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3019/2018 తేది 20.03.2018లో జతచేయబడిన ప్లాన్ ప్రకారం మంచిర్యాల సబ్-డిస్ట్రిక్ట్ మరియు రెవిన్యూ జిల్లా, ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల రెవిన్యూ మండలం, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో 635.00 చ.గజాల మొత్తం విస్తీర్ణం భూమిలో 39.69 చ.గజాలు = 33.18 చ.మీటర్ల అవిభాజ్య వాటా భూమితో పాటు షెడ్యూలు-IIలో చూపబడిన విధంగా లేఔట్ అనుమతి నెం. 58/2006 యొక్క ప్లాట్ నెం.183 లోని లేఔట్ ప్లాట్ నెం. 181, 182 & భాగంగా గల భూమి పై నిర్మించబడిన ''సత్య సాయి రెసిడెన్సీ'' పేరుగల బహుళ అంతస్థుల భవనం యొక్క 1082 చ.అడుగుల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, ఫ్లాట్ నెం. 403, పూర్తి అయిన నాల్గవ అంతస్తు, ఇంటి నెం. 3-407/29-15, బ్లాక్ నెం. 3లో హైటెక్ కాలనీలో మంచిర్యాల గ్రామం వద్దగల సర్వే నెం. 366, 367, 368, 371, 372, 373, 374, 375 & 396లోని ఆస్తి యావత్తు	శ్రీ సంతోష్ లాసెట్టి మరియు శ్రీమతి ప్రమీళ లాసెట్టి 10-04-2023 నాటికి రూ.1482089.38	రూ.20.73 లక్షలు	రూ.2.08 లక్షలు

డైరెక్షన్	భూమి/ ఫ్లాట్ సరిహద్దులు	ఫ్లాట్ సరిహద్దులు
ఉత్తరం	ప్లాట్ నెం. 180	ఖాళీ
దక్షిణం	ప్లాట్ నెం. 183లో యజమానుల మిగిలిన భూమి మరియు తర్వాత 100 అడుగుల రోడ్	ఖాళీ & ఫ్లాట్ నెం.402
తూర్పు	ప్లాట్ నెం. 184 మరియు 185	కారిడార్
పడమర	40 అడుగుల రోడ్డు	ఖాళీ

నియమ నిబంధనల సారాంశం:

1) ఆసక్తిగల బిడ్డర్లు పైన తెలిపిన చిరునామా వద్ద అధీకృత అధికారికి స్వయంగా KYC డాక్యుమెంట్లు (ఫొటో గుర్తింపు మరియు చిరునామా గుర్తింపు) అనగా PAN కార్డు (తప్పనిసరి), ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటర్ ID కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొ॥వాటితోపాటు చెల్లింపు రుజువు దాఖలు చేయాలి. ఆక్షన్ పార్టిసిపేషన్ అప్లికేషన్ ఆన్‌లైన్ దాఖలు అంగీకరించబడదు మరియు తిరస్కరించబడుతుంది. బిడ్డరు అవసరమైన డాక్యుమెంట్లు మరియు ఫార్మాట్లను పూర్తి చేయుటతోపాటు బిడ్‌ను పైన తెలిపిన చిరునామా వద్ద అధీకృత అధికారి ('AO')కి స్వయంగా దాఖలు చేయాలి. బయానాను అకౌంట్ నెం. 00234915010026, IFSC కోడ్: IBKL0000002, శాఖ పేరు: IDBI బ్యాంక్ లిమిటెడ్, బషీర్‌బాగ్ బ్రాంచ్, హైదరాబాద్‌కు IDBI బ్యాంక్ లిమిటెడ్ పేరున RTGS ద్వారా మాత్రమే చెల్లించాలి. ఆసక్తిగల బిడ్డర్లు చెల్లించిన బయానా మొత్తంపై ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు. బిడ్డరు బిడ్ వేయుట ద్వారా ఇ-వేలంలో పాల్గొనకపోతే బయానా స్వాధీనం చేసుకోబడుతుంది. బిడ్లు తెరిచిన తేది నుండి 3 నెలల వరకు టాప్‌త్రీ బిడ్డర్ల బయానాను AO నిలిపి ఉంచవచ్చు.

2) సదరు తేదీ నాటికి చెల్లించవల్సిన (చట్టబద్ధ లేదా మరేవిధమైనవైనా) ఏవేని బకాయిలు మరియు ఇంకనూ రావల్సినవి సహా సఫలీకృత బిడ్డరు పేరిట ఆస్తి బదిలీని ప్రభావితం చేసేవాటికి AO బాధ్యత వహించరు మరియు సదరు బకాయిలు ఏవేని ఉంటే, సఫలీకృత కొనుగోలుదారే భరించవలెను. ఈ విషయమై సమాచారమిచ్చుటకు IDBI బాధ్యత వహించదు. సఫలీకృత బిడ్డరు స్థిరాస్తి బదిలీ కొరకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్, ఖర్చులు, పన్ను లయబిలిటీలు వగైరాలాంటి అవసరమైన అన్ని ఖర్చులను భరించవలెను.

3) చట్టం ద్వారా ఏర్పడిన ఏదేని అథారిటీ బకాయిలకు లేదా ఏదేని అనుమతులు వగైరాలను పొందుటకు లేదా స్థిరాస్తి లోని ఏవేని దోషాలు/ తొలగింపులు/ వ్యత్యాసాలు/ తగ్గుదల వగైరాలకు IDBI మరియు AO బాధ్యత వహించరు.

4) ఎట్టి కారణాలు తెలుపకనే ఏదేని లేదా అన్ని బిడ్స్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు AOకు హక్కు కలదు. బిడ్లన్ని తిరస్కరించబడిన పక్షంలో సదరు చట్టంలో తెలిపిన విధంగా ఏదేని పద్ధతిలో ఆస్తులను విక్రయించు హక్కు AOకు కలదు.

5) అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు IDBI బ్యాంక్ వెబ్‌సైట్ www.idbibank.inలో ఏర్పాటు చేసిన లింక్ రిఫర్‌చేయండి. ఏదైన స్పష్టీకరణ కొరకు ఆసక్తిగల బిడ్డర్లు సంప్రదించవచ్చును : శ్రీ సచిన్ ఎన్. హరాలె, డి.జి.ఎం,(ఫోన్: 040-67694111, ఇ-మెయిల్:sachin.harale@idbi.co.in) మరియు శ్రీమతి ఉషారాణి దేవర, ఏ.జి.ఎం (ఫోన్ : 040-66746028, ఇ-మెయిల్: u.devara@idbi.co.in

6. ఇ-వేలం సపోర్ట్ కొరకు సంప్రదించండి: శ్రీ ధరణి కృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్:telangana@c1india.com, వెబ్‌సైట్:https://www.bankeauctions.com, c1india ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-II, గల్ఫ్ పెట్రోకెమ్, బిల్డింగ్ నం. 301, గుర్గావ్, హర్యాణ-122015

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 (ది రూల్స్) ప్రకారం చట్టబద్ధ గమనిక

1. రుణగ్రహీతలు అనగా శ్రీ సంతోష్ లాసెట్టి మరియు ప్రమీళ లాసెట్టిలకు రూల్స్‌లోని రూల్ 9(1) క్రింద తెలియజేయునది ఏమనగా సంబంధిత స్థిరాస్తి బహిరంగ ఇ-వేలం నిర్వహించుటద్వారా ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజుల తర్వాత విక్రయించబడుతుంది. (రూల్ 9(1) ప్రకారం నోటీసు కాలము)

2. అయితే రుణగ్రహీతలు పైన తెలిపిన తేదీ నుండి వర్తింపుతో ఖర్చులు, చార్జీలు మరియు దానిపై తదుపరి వడ్డీతో కలిపి పైన తెలిపిన విధంగా బకాయిలు చెల్లించి స్థిరాస్తి స్వాధీనతను తీసుకోవచ్చును. రుణగ్రహీతలు ఈ నోటీసు తేదీ నుండి రూల్ 9(1) ప్రకారం నోటీసు కాలవ్యవధిలోగా డిమాండ్ చేసినవిధంగా బకాయి మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైతే రుణగ్రహీతల యొక్క స్థిరాస్తిని పైన తెలిపిన విధంగా బహిరంగ ఇ-వేలంతో ముందుకు సాగేందుకు అధీకృత అధికారికి హక్కు కలదు.

తేది: 30 సెప్టెంబర్, 2023 సం/-

ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి